# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 06-03-2026** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. గ్లోబల్ సౌత్ లో భారతదేశం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.**

**2. ఆంధ్రప్రదేశ్ లో 1.5 గా ఉన్న సంతానోత్పత్తి రేటును 2.1కి చేర్చాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

**3. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా నియమితులయ్యారు.**

**4. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో ఈ నెల 23వ తేదీన ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేయనున్నట్లు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.**

==========================

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైసినా డైలాగ్ 11వ ఎడిషన్‌ను నిన్న న్యూఢిల్లీలో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ప్రారంభోపన్యాసం లో మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితిలో నిర్మాణాత్మక సభ్య దేశంగా భారత్ కీలకంగా వ్యవహరిస్తోందని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత స్థానం ఉండాలని పేర్కొన్నారు.గ్లోబల్ సౌత్ భవిష్యత్ ప్రపంచ క్రమాన్ని మారుస్తుందని అందులో భారత్ కీలకంగా వ్యవహరిస్తోందని అన్నారు. వాణిజ్యాన్ని భౌగోళిక రాజకీయ సాధనంగా ఉపయోగిస్తున్నారని, ఇటువంటి సమయంలో భారతదేశ నాయకత్వం అవసరమని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొంటూ,

వాయిస్ 25 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో 1.5 గా ఉన్న సంతానోత్పత్తి రేటును 2.1కి చేర్చాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'జనాభా నిర్వహణ విధానం'పై అమరావతిలోని రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నిన్న ప్రకటన విడుదల చేశారు.. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో జనాభా నిర్వహణ విధానం తెస్తున్నామని ఈ ముసాయిదాపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నెల రోజులపాటు చర్చిస్తామని తెలిపారు. రెండో బిడ్డ, అంతకంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే ప్రసవం సమయంలోనే ఒక్కో బిడ్డకు 25 వేల రూపాయల చొప్పున తల్లిదండ్రులకు ప్రోత్సాహకం అందిస్తామని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 36 సెకన్లు

---------------------------

తెలంగాణ నూతన గవర్నర్‌గా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా వ్యవహరిస్తోన్న శివప్రతాప్ శుక్లా నియమితులయ్యారు. ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తూ ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, బిహార్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ గవర్నర్లను నియమించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ను గొప్ప పరిశోధనా వైద్య సంస్థగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో సౌకర్యాలు, అభివృద్ధి వంటి అంశాలపై సంబంధిత అధికారులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ...

వాయిస్ 33 సెకన్లు

---------------------------

ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆశా కార్యకర్తల సంఘం ప్రతినిధులతో నిన్న సమావేశమైన మంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఆశా వర్కర్ల ద్వారా క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం, ఆరు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేయడం వంటి నిర్ణయాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో ఈ నెల 23వ తేదీన ఆర్సెలర్ మిత్తల్ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేయనున్నట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. కర్మాగార శంకుస్థాపన ఏర్పాట్లపై కేంద్ర మంత్రి నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ దాదాపు 30 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పారిశ్రామిక వృద్ధికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని శ్రీనివాస వర్మ తెలియజేస్తూ

వాయిస్ 36 సెకన్లు

---------------------------

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని నాంపల్లి రైల్వేస్టేషన్ ను ఆయన నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి తొలి దశలో 327 కోట్లరూపాయలతో పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలు మారుస్తామని స్పష్టం చేశారు. ప్రయాణికుల సంఖ్య పెరిగినా, తగిన వసతులు ఉండేలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం తరహాలో ఆధునిక సౌకర్యాలన్నీ కల్పిస్తామని వెల్లడించారు.

---------------------------

ఉద్యోగుల సహకారంతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వారి సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విద్యుత్ శాఖ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్, డైరీని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి నిన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో ఉద్యోగులదే ప్రధాన పాత్ర అని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

---------------------------

ఐసీసీ పురుషుల టీ-20 ప్రపంచ క్రికెట్ కప్‌లో భాగంగా ముంబైలోని వాంఖెడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య నిన్న జరిగిన రెండవ సెమీఫైనల్ మ్యాచ్ లో 7 పరుగులతో ఇంగ్లండ్‌పై భారత్ విజయం సాధించింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కి దిగిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేయడంతో 7 పరుగుల తేడా తో భారత్ గెలుపొంది ఫైనల్ కు చేరుకుంది. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్ లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది

---------------------------

తెలంగాణ నుండి దక్షిణ అంతర కర్ణాటక వరకు రాయలసీమ మీదుగా వున్న ఉపరితల ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్లో పొడి వాతావరణం ఏర్పడే అవకాశముందని, ఒకటి రెండు చోట్ల పొగమంచు కురిసే అవకాశముందని తెలిపింది.

తెలంగాణా వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని, పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2, 3 డిగ్రీల సెంటిగ్రేడ్ అధికంగా నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

=====================